సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
సోమవారం 23 డిసెంబర్ 2024 : పేజీలు 8

# చారిత్రక కట్టడాల పరిరక్షణకు చర్యలు

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



సిద్ధవటం మేజర్ న్యూస్ చారిత్రక కట్టడాలను పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పర్యాటక సంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.ఆదివారం జిల్లా పర్యటనలో భాగంగా రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరువ శ్రీధర్, పర్యాటక అధికారులతో కలిసి రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ సిద్ధవటం కోటను సందర్శిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ చారిత్రక వారసత్వ కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రెండో శతాబ్దం నాటి మట్లి రాజులు నిర్మించిన అద్భుతమైన సిద్ధపటం కోటలోని శివాలయం మసీదు, పరిశీలించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారాలతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం పిపిపి మోడల్‌లో ఇన్వెస్టర్లతో ఇటీవలే సమావేశం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. సిద్ధవటం కోట చుట్టూ ఉన్న దేవాలయాలను పరిరక్షించి వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో సఫారీ,బోటింగ్, రెస్టారెంట్, సర్క్యూట్ పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సిద్ధవటం కోటలోని శిథిలావస్థకు చేరుకున్న వాటికి మరమ్మతులు చేపడతామని తెలిపారు. పర్యాటకులు బస చేసి ఇక్కడి ప్రాంతాలను సందర్శిం చు కునే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి లభిస్తోందని అన్నారు.జిల్లాలోని గండికోటకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సహకారం అందించిందని అలాగే ఇతర ప్రాంతాల్లో కూడా సహకారాన్ని తీసుకొని ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, వెల్నెస్ టూరిజం లను అభివృద్ధి చేస్తామని తెలిపారు.రాష్ట్రంలో అన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి చారిత్రక కట్టడాలకు పూర్వ వైభవం తీసుకున్నస్తామని అన్నారు..జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వాటిని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ముందుగా సిద్ధవటం కోటలో కాలినడకన పలు ప్రదేశాలనుమంత్రి కందుల దుర్గేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ అధికారులు, స్థానిక నాయకులుపాల్గొన్నారు.

# రతనాలసీమలో పర్యాటకం అభివృద్ధి చేస్తాం

### మంత్రి కందుల దుర్గేష్




కడప, మేజర్‌న్యూస్: రాబోయే ఐదేళ్ల కాలంలో రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం కడప పట్టణంలోని మేడా కళ్యాణమండపంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కాపు, బలిజ, ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మాన సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి కందుల దుర్గేష్, విశిష్ట అతిథిగా నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.. రాయలు ఏలిన రతనాలసీమలో పర్యాటకాన్ని వృద్ధి చెందించి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా నాటి కాలం చెరువులు, బావులు, అవశేషాలను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచిం చారు.. ప్రత్యేకించి గండికోట, సిద్ధవటం లాంటి ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు.. త్వరలోనే సూర్యలంకను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు నిధులు మంజూరైన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు..ఈ సందర్భంగా 8లో

# రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం

### గండికోట నిర్వాసితుల నష్ట పరిహారం చెల్లింపు కోసం ప్రభుత్వం దృష్టి తీసుకువెళ్తాం
### రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు




జమ్మలమడుగు (కొండాపురం) మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రాష్ట్రాన్ని సస్యశ్యామలం,అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం కొండాపురం మండలం గండి కోట ప్రాజెక్టును జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, జలవనరుల శాఖ అధి కారులతో కలిసి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు సం దర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర జలవన రులశాఖ మంత్రివర్యులు నిమ్మల రామానా యుడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగక నిర్వీర్యం చేశారని,అన్ని రంగాలను అభివృద్ధి చేయక ముఖ్యంగా నీటిపారుదల శాఖను నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగినటువంటి పరిస్థితుల్లో ఆరోజు 2014లో వ్యవ సాయ క్రమమైన రాష్ట్రం అనేటటువంటి ఉద్దేశంతో ఇరిగేషన్ శాఖకు అత్యంత ప్రాధా న్యత ఆరోజు 2014- 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోజు ఇచ్చినటువంటి పరిస్థితి మీ అం దరికీ తెలుసునని అన్నారు. మరి అటువంటి స్థితి నుంచి 2019-2024 గత ఐదు సంవత్సరాల పరిపాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న టువంటి దానిలో ఇరిగేషన్ కూడా మనందరికి కూడా తెలుసు ఎందు కంటే మీ అందరూ చూశారని అన్నారు.గత ఐదు 2లో

## చెరువు తొట్టెలో

# ఫోర్ లేన్ వేసుకోవచ్చా..?




అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ చెరువు తొట్టెలో ఒక వ్యక్తి తన కాలేజీ కోసం నాలుగు లైన్ల రోడ్డు వేసుకోవచ్చా? చెరువు తమదేనన్నట్టుగా దాని చుట్టూ ప్రహరీ కట్టుకోవచ్చా? అంటూ బోయిన పల్లె గ్రామస్తులు రాజంపేట రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోయిన శుక్రవారం రెవెన్యూ అధికారులు తాళ్లపాక చెరువు సర్వేకొచ్చారు. విషయం తెలుసుకున్న బోయినపల్లె గ్రామ స్తులు 50 మంది వరకూ వెళ్లి చెరువు ఆనుకుని తమ గ్రామానికి కేటా యించిన స్మశానం కూడా ఆక్రమణకు గురైందని ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు స్పందిస్తూ ఇక్కడ ఉండేదంతా చెరువు 4లో

### అక్కడ స్మశానం ఉంది

తాళ్లపాక చెరువు పక్కనున్న 1080 సర్వే నెంబర్లో 2 ఎకరాలా 14 సెంట్లలో స్మశానం ఉందని నేను ఆర్టీఐ కింద అడిగిన ఓ ప్రశ్నకు 2023 జూలై 10వ తేదీన రాజంపేట తహసీల్దారు సమాధానం ఇచ్చారు. అయితే గ్రామస్తులు మాత్రం స్మశానం 7 ఎకరాలు అంటున్నారు. రాజంపేట రెవెన్యూ యంత్రాంగం అవినీతి కూపంలా తయారైన నేపథ్యంలో తాళ్లపాక చెరువు, బోయినపల్లి స్మశానం పై ప్రభు త్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**బి. కానాల విజయభాస్కరరెడ్డి, న్యాయవాది**

## బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




పులివెందుల, మేజర్‌న్యూస్ : బిఆర్ అంబేద్కర్ పేరుతో అడ్డగోడలుగా రాజకీయాలు చేస్తున్న రాహుల్ గాంధీపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సి మోర్చా ఆధ్వర్యంలో పులివెందుల పట్టణము నందు వెంకటేశ్వర స్వామి గుడి నుండి పూలంగిల సర్కిల్ వరకు నిరసన ర్యాలీ తెలియజేయడమైనది. బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ అంబేద్కర్ ని రాజ్యాంగాన్ని కించపరుస్తూ మాట్లాడిన రాహుల్ గాంధీకి కఠినంగా శిక్షపడేలా అరెస్టు చేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ కన్వీనర్ భాను ప్రకాష్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్ దొంతు సుమన్ ఎస్సీ మోర్చా కడప జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు కుల్లాయప్ప బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా వృద్ధులకు ఉచిత దుస్తుల పంపిణీ




గోపవరం,మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారంతో బద్వేల్ పట్టణంలోని పునీత అంతోని వారి చర్చి మరియు ఫాతిమా ఆర్. సి. ఎం. చర్చ్ ల విచారణ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు 310 మందికి సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి ఎల్. ప్రసాదరెడ్డి వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులు పండుగలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్. ఎల్ ఆరోగ్య రాజ్ రెవరెండ్ ఫాదర్. జి చిన్నప్ప, సహాయక గురువులు ఉపదేశులు, గ్రామాల నుంచి వచ్చిన వృద్ధులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న ప్రొద్దుటూరు జడ్జి



బ్రహ్మంగారిమఠం,మేజర్‌న్యూస్ : జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని ఆదివారం ప్రొద్దుటూరు జడ్జి హారిక కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. వీరికి మఠం యాజమాన్యం ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదలు అందజేశారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఎనిమిదవ తరం మనవడు శ్రీ వెంకటాద్రి స్వామి ప్రొద్దుటూరు న్యాయమూర్తి దంపతులను శాలువాతో సన్మానించారు. వారికి శ్రీ వీంబ్రహ్మేంద్ర స్వామి ఫోటోలు ప్రసాదాలు అందజేశారు. వారి వెంట స్థానిక ఏఎస్ఐ గుర్రప్ప పోలీస్ యానాది రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేత కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి: శివనారాయణ డిమాండ్



జమ్మలమడుగు అర్బన్, మేజర్‌న్యూస్: జిల్లాలో అర్హులైన చేనేత కార్మికులకు అందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి,అలాగే వ్యక్తిగత రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ తెలిపారు.ఆదివారం వేపరాల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సభ్యత నమోదు కార్యక్రమం ఇంటింటికీ తిరిగి చేపట్టారు.ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ చేనేత కార్మిక సంఘం నేతన్నల హక్కుల కోసం అనునిత్యం పోరాడుతున్నది అన్నారు.అందులో ఎన్నో పోరాటాలు సాధించి విజయాలు సాధించిన ఘనత ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ది అన్నారు.ప్రతి ఒక్కరం సంఘంలో సభ్యత్వం పొందుదాం హక్కుల కోసం నిందించుదాం అన్నారు.ముఖ్యంగా జిల్లా లో ప్రధాన భాగం చేనేతలు ఎక్కువ మంది మగ్గం పై జీవిస్తున్న నియోజకవర్గం జమ్మలమడుగు అన్నారు.నేతన్నలు కు అర్హులైన వారికి గుర్తింపు కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలుకు దూరం అవుతున్నారు అన్నారు.సబ్సిడీ లోన్లు,ఇంటి స్థలాలు ఇతర సంక్షేమ కార్యక్రమాలు కు అనర్హులుగా మిగుల్తున్నారు అన్నారు.గతంలో కనీసం మాన్యువల్ గా అయిన కార్డులు ఇచ్చేవారు అని ఇప్పుడు అది కూడా ఇవ్వడం లేదన్నారు. అర్హులైన అందరికీ చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం కోరుతుంది అన్నారు.కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు సంజీవ రాయుడు,నారాయణ,దాసు పల్లా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా వృద్ధులకు వికలాంగులకు అన్నదానం

### నిస్సి పాస్టర్ సునీల్ దత్



కమలాపురం, మేజర్ న్యూస్ : నగర పంచాయతీ పరిధిలోని నిస్సి ప్రార్థన మందిరం ఆవరణంలో పాస్టర్ సునీల్ దత్ దంపతుల ఆధ్వర్యంలో వికలాంగులచే కేక్ కట్ చేయించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండగను పురస్కరించుకొని నిరుపేద వికలాంగులకు సహాయం చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏసుక్రీస్తు అందరికీ దేవుడని పేద ప్రజల పట్ల ఎక్కువ ప్రేమ జాలి కరుణ దయ కలిగిన దేవుడని, క్రీస్తు జన్మదినం ఎంతో పుణ్యకార్యం అని ఆయన జన్మదిన భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటామని తెలిపారు. ప్రతి క్రైస్తవులు ఎంతో సంతోషంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగను సుఖశాంతులతో నిర్వహించుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరికి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిస్సి యవనస్తులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.




## రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సంవత్సరాల పాలనలో ఇరిగేషన్ శాఖను నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఎక్కడ కూడా ఒక ఇరిగేషన్ కి సంబం ధించి ఒక రిజర్వాయర్ గాని ఎక్కడ కూడా చేయలేని పరిస్థితిగా ఆఖరికి లాకులు షట్టర్స్ డోర్స్, కనీసం మీకు తెలియనటువంటి పరి స్థితి అని అన్నారు.ఇరిగేషన్ను నిర్లక్ష్యం చేయడం అంటే వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసినట్లే అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రతి వర్షపు నీటిబొట్టును ఒడిసిపట్టి ప్రతి ఆఖరి ఎకరా వరకు తీసుకువెళ్లాలని, త్రాగునీరును అందించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం వరకు 95శాతం రిజర్వాయర్లను నీటితో నింపడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని చెరువులను నీటితో నింపడం జరుగుతుందని అన్నారు. వాటర్ మేనేజ్మెంట్ పర్ఫెక్ట్ గా చేయడం వల్లనే జిల్లాలో ఉన్న 250 చెరువులను నీటితో నింపడం సాధ్యమైందన్నారు.గండికోట నిర్వాసితులకు సంబంధించి నష్టపరిహారాలు మరియు ఆర్ అండ్ ఆర్ తదితరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. రాయలసీమ ప్రాం తాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందని,రతనాల సీమగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు.జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగక పోయిందని,ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.గండికోట నిర్వాసితుల కు సంబంధించి ప్రభుత్వంతో చర్చలు జరిపి నష్టపరిహారాలను అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు.అనంతరం గండికోట నిర్వాసితుల నుండి రాష్ట్ర జలవనుల శాఖ మంత్రివర్యులు అర్జీలు స్వీక రించి తమసమస్యలను పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు.తొలుత మంత్రి వర్యులు గండికోట ప్రాజెక్టును సందర్శించి జల వనరులశాఖ అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వనరుల శాఖ సీఈ శ్రీనివాసులు, ఎస్ఈలు మల్లికార్జున రెడ్డి, వెంకటరామయ్య, జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ, జమ్మలమడుగు టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార విభాగ అధ్యక్షుడిగా రాజీవ్ భాషా



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా ప్రచార విభాగ అధ్యక్షుడిగా షేక్ మహబూబ్ బాషా (రాజీవ్ భాష)ని నియమించిన సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సి .భాష, మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, కలసపాడు జడ్పిటిసి గురువిరెడ్డి, ఎంపీటీసీలు ఇషాక్, ముర్తుజా, గురప్ప, వార్డు నెంబర్లు గురయ్యా, మనీ, నాయబ్, భాష, సయ్యద్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులను ఆదుకోవడం మనందరి బాధ్యత

వేంపల్లె మేజర్ న్యూస్:అభాగ్యులను ఆదుకోవడం మనందరి బాధ్యత అని మదర్ తెరెసా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు. విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మదర్ తెరిసా సేవా సమితి, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేంపల్లి పట్టణ పరిధిలో ఉన్న ఆర్టీసీ బస్టాండు, సాయి బాబా గుడి, పులివెందుల రోడ్డు, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ , రైతు మార్కెట్, గండ క్షేత్రం తదితర ప్రాంతాల్లో నిద్రిస్తూ ఉన్న యాజకులు, నిరాశ్రయులు, అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ యువకులు ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకొచ్చి పేదలకు సహాయం చేయాలని అన్నారు. చలికాలం దృష్టిలో ఉంచుకొని రాత్రి వేళల్లో వివిధ ప్రాంతాల్లో నిద్రిస్తున్న అభాగ్యులకు ప్రతి సంవత్సరం మా సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఆర్గనైజేషన్ అవేర్నెస్ డెవలప్మెంట్ ప్రెసిడెంట్ నాగన్న, బి ఎన్ ఆర్ టెక్నికల్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర, సునీల్, ప్రసాద్, శివాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలలో రైతు రుణాలను మాఫీ చేయాలి

కేవిపల్లి మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లాలోని విశాల సహకార పరపతి సంఘంలో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు రైతులను ఆర్థికంగా సహకరించుటకు సహకార సంఘాలను బలోపేతం చేసి సింగల్ విండో (ఏకగవాక్షం) అనే పేరు పెట్టి పాసు పుస్తకాలపై మార్కెట్ ధరల మేరకు రుణాలు ఐదు లేక ఆరు రెవిన్యూ గ్రామాలను కలిపి సింగల్ విండో గ చేశారు. పక్క భవనాలను నిర్మించారు. ఈ విధానం వల్ల రైతులు హర్ష వ్యక్తం చేశారు తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారాల్లోకి వచ్చిన తర్వాత సింగిల్ విండో లో ద్వారా సరిగా రుణాలు ఇవ్వలేదు రైతులు తీసుకున్న రుణాల వసూలు చేయుటకు అధికారులు దృష్టిపెట్టారు. కొత్త రుణాలు ఇవ్వలేదు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత సింగల్ విండోల ద్వారా రుణాలు ఇవ్వడంపై చొరవ చూపలేదు. వరుసగా ఏడు సంవత్సరాలు వర్షాలు పడక పంటలు పంటక వేలమంది రైతులు ఇతర జిల్లాలకు వలసలు వెళ్లారు. అధికారులు మాత్రం చిత్రగుప్తుని లెక్కల వలె వడ్డీకి వడ్డీలు వేసి డబ్బులు కట్టమని రైతులపై ఒత్తిడి తెచ్చారు. రైతులు ఇండ్ల వద్దకు వెళ్లి ఇండ్లలోని సామాన్లులను, ఇతర సామాగ్రిని బయటకు వేసి ఆ వస్తువులను కార్యాలయాలకు తీసుకువెళ్లారు. అవమానం అని భావించిన రైతులలో 90% బకాయిలు కట్టేశారు. ఇంకా సుమారు 10 శాతం ఇంకా కట్టలేని స్థితిలో ఉన్నారు. వీరి బకాయిలను ప్రభుత్వం మాఫీ చేయాలని రైతులు కోరుతున్నారు.

# విచ్చలవిడిగా నాటు సారా తయారీ

కేవిపల్లి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండలం నాటు సారా తయారీ విచ్చలవిడిగా అవుతున్నది. పీలేరు మండలంలో ఆరు మద్యం దుకాణాలు ఉంటే, కె.వి పల్లి మండలానికి ప్రభుత్వం ఒక దుకాణం మాత్రం మంజూరు చేసింది. ఈ దుకాణానికి డీలర్లు గర్నిమిట్టలో ఏర్పాటు చేసుకున్నారు మండలంలో 18 రెవెన్యూ గ్రామాలు సుమారు 400 మజార గ్రామాలు ఉన్నాయి. వ్యాపార కూడలి మండలం కూడా కాదు. సుమారు 40% కొండలు గుట్టలు అడవులు ఉన్నాయి .ఈ మండలానికి శేషాచలం అడవులు అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలానికి తిరుపతి జిల్లా ఎర్రావారి పలెం మండలానికి అనుకొనిఉన్నాయి. పట్టపగలే విచ్చలవిడిగా నాటు సారా తయారీ జరుగుతున్నది. సారా తయారీ జిల్లెల్ల మంద, ఎక్కువ తండాలు ఉన్నాయి. జిల్లెల్ల మందా నూతన కాలువ గాలి వారి పల్లి తిమ్మాపురం ప్రాంతాల నుండి సుమారు 20 కిలోమీటర్ల దూరం గర్నిమిట్టకు రావాల్సి ఉంది. పరిగెత్తి పాలు తాగే బదులు నిలబడి నీళ్లు తాగడం మేలని అని భావించిన మందుబాబులు నాటుసారాయి పైనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది స్పందించాల్సి ఉంది.

# నామకరణ కార్యక్రమంలో పోతుల సాయినాథ్



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం ములకల చెరువు మండలం యేసు వారిపల్లిలో ఉండే తమ్మిశెట్టి నాగభూషణ, తమ్మిశెట్టి రచన కుమారుని నామకరణానికి తంబళ్లపల్లి నియోజకవర్గం జన సేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్‌ను ములకలచెరువు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధను ఆహ్వానించారు. ఆ దంపతుల ఆహ్వానం మేరకు జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, పాలగిరి సిద్ధ వెళ్లి వారి అతిథి మర్యాదలను స్వీకరించి ఆశీర్వదించారు.

# 24 నుండి తితిదే ధార్మిక కార్యక్రమాలు

రాజంపేట,మేజర్ న్యూస్ రాజంపేట పట్టణ పరిధిలోని ఆర్టీసీ బస్టాండుకు ఎదురుగా గల ఎర్రబల్లి కోదండ రామాలయంలో మంగళవారం సాయంత్రం 6:30 నుండి ఐదు రోజులపాటు ధార్మిక కార్యక్రమాలు జరగనున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ 24న మంగళవారం రామాయణం, 25న బుధవారం మహాభారతం, 26న గురువారం భగవద్గీతలపై ధార్మికోపన్యాసం చేయనున్నారని ఆయన పేర్కొన్నారు. 27న శుక్రవారం ఉదయం స్థానిక మహిళలచే అమ్మవారికి కుంకుమార్చన, రాత్రికి హిందూ ధర్మ ప్రచార పరిషత్తు కళాకారులచే హరికథ కార్యక్రమం, 28న శనివారం గ్రామస్తులచే భజన, నగర సంకీర్తన కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. భక్తాదులు విరివిగా విచ్చేసి కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా ఆలయ ధర్మకర్త ఉల్లంగి నాగరాజు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కోరారు.

# ఘనంగా హజరత్ ఖాదర్ వల్లి ఔలియా దర్గా ఉరుసు మహోత్సవాలు



నందలూరు మేజర్ న్యూస్: రాజంపేట మండలంలోని జెండా మాను వీధిలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ హజరత్ ఖాదర్ వల్లి ఔలియా దర్గా ఉరుసు మహోత్సవాల్లో భాగంగా శనివారం ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి రాజంపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. దర్గా కమిటీ సభ్యులు ఆయనకు సందర్భంగా మేళతాళాలు మంగళ వాయిద్యాలు బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. దర్గా కమిటీ మెంబర్లు శాలువాతో సత్కరించి గురువులయ్య చేత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఉరుసు మహోత్స వానికి వేలాదిమందిగా చుట్టుపక్క గ్రామాల నుండి తరలి వచ్చారని. ఇంత వైభవంగా ఉరుసు నిర్వహించిన కమిటీ మెంబర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. మతసామరస్యానికి రాజంపేట ఉరుసు ప్రతీక అని. ప్రతి సంవత్సరం ఖాదర్‌వలీ దర్గా ఉరుసు మహోత్సవం గ్రామ ప్రజలు దర్గా పెద్దలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు.ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని ప్రతి కార్యక్రమంలో తన వంతు సహాయ సహ కారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం దర్గాకు విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో నందలూరు మండల మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మీ నరసయ్య, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, మదన్ మోహనపురం సర్పంచ్ చుక్కయానాది, కోనాపురం ఉపసర్పంచ్ పుల్లయ్య, పాలగిరి మల్లికార్జున్ రెడ్డి, టంగుటూరు కొండయ్య, వెంకటేష్, మాజీ నీటి సంఘం అధ్యక్షులు చుక్క కొండయ్య, గుగ్గిళ్ళ సుబ్బరాయుడు, అడా పూరు డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల చైర్మన్ మురళి, పాల్గొన్నారు.

# మల్లికార్జున నాయుడు ఉన్నత పదవులు అధిరోహించాలి

## టిడిపి నాయకులు మార్పూరి సుధాకర్ నాయుడు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : సీడ్ మల్లికార్జున నాయుడు భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని టిడిపి సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం రెడ్డీస్ కాలనీలో తంబళ్లపల్లి నియోజక వర్గం టిడిపి సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు సుధాకర నాయుడు హాజరై మల్లికార్జున నాయుడుని శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మల్లి కార్జున నాయుడు విశేష కృషి చేశారన్నారు.ఆయన సమర్థతను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తంబళ్లపల్లి నియోజక వర్గం సమన్వయ కర్తగా బాధ్యత లు అప్పగించారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ఆదు కునే మనస్తత్వం ఆయన సొంతమన్నారు. భవిష్యత్తులో మల్లికార్జున నాయుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గం ఇంఛార్జ్ దాసిరిపల్లి జయచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరులో మిట్స్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక




కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) వారు పూర్వ విద్యార్థులు కలయికను ఆదివారం కర్ణాటక రాజధాని బెంగళూరులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ ప్లేసెమెంట్ హెడ్ వేణు చౌదరి పూర్వవిద్యార్థులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థులు ఈ సమావేశానికి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులకు ఎన్నో ఏళ్లుగా అండగా నిలుస్తున్నామని వారి తల్లిదండ్రులు విద్యార్థులు తమపై ఉన్న నమ్మకాని నిలబెట్టుకుంటున్నామన్నారు.తమ కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో ముఖ్యం అత్యుత్తమ మల్టీనేషనల్ కంపెనీలలో వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్నారని,ఎంతో అత్యుత్తమ స్థానాలలో ఉన్నారని,వారికి ఒక సమావేశాన్ని ఏర్పాటు కొరకై ఈ సమావేశాన్ని బెంగళూరులో నిర్వహించడం జరిగినదన్నారు.ఈ సమావేశానికి సుమారు 350 మంది పూర్వ విద్యార్థులు పాల్గొనారని, వారి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడానికి వారి ఆల్మా మేటర్ ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను పునరుద్ధరించడానికి హృదయపూర్వక అవకాశాన్ని కల్పించామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్సవమూర్తులకు సంప్రోక్షణ కుంభాభిషేకం మహోత్సవం



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు నందు గోదా, రంగనాథ స్వామి నూతన పంచలోహ ఉత్సవమూర్తులకు సంప్రోక్షణ కుంభాభిషేకం మహోత్సవం సోమవారం నుంచి బుధవారం వరకు కన్యకాపరమేశ్వరి దేవస్థానం (బాలాలయం) నందు ఆర్యవైశ్య సంఘ పర్యవేక్షణలో యువజన సంఘం వారి సహకారముతో మహిళా మండలి వారి ఆధ్వర్యం లో జరుగును. పూర్తి వివరములు కింద పత్రికలో తెలియపరుస్తున్నాము. కావున ప్రతి ఒక్కరూ కార్యక్రమాలు హాజరై గోదా రంగనాథ స్వామి వారి దివ్య ఆశీస్సులను, అమ్మవారి కృపాకటాక్షాలను పొందవలసిందిగా నిర్వాహకులు కోరారు.


# 40 లీటర్ల నాటు సారాయి పట్టివేత



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గ మొలకల చెరువు ఎక్స్చేంజ్ సిఐ మాధవి వారి బృందం 40 లీటర్ల నాటు సారాయి ఒక ద్విచక్ర వాహనము స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సేంజ్ సీఐ మాధవి తెలిపారు. ఎక్సేంజ్ సీఐ మాధవి మీడియాతో మాట్లాడుతూ నాటు సారాయి ద్విచక్ర వాహనంలో తరలిస్తుండగా వారిని వెంబడించి పెద్దమండెం మండలం, బండ్రేవు క్రాస్ వద్ద 40 లీటర్ల నాటు సారాయి ద్విచక్ర వాహనాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితుడు తప్పించుకున్నట్లు తెలియజేశారు.

# వైభవంగా శ్రీసీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

## హాజరైన విగ్రహాల దాత డి.వెంకట శివారెడ్డి



నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : నిమ్మనపల్లి మండలం,అడుసుపల్లిలో శుక్ర,శని,ఆదివారాల్లో శ్రీశ్రీశ్రీ సీతారామ,లక్ష్మణ,హనుమంత సమేత స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఇందులో భాగంగా ఆదివారం సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండుగలా జరిగింది. ఈ కళ్యాణోత్సవానికి మూల విగ్రహాల దాత దేవరింటి వెంకట శివారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో ఆలయాన్ని గ్రామస్తులు అద్భుతంగా నిర్మించారన్నారు. శ్రీరాముడు చూపిన ధర్మమార్గంలో ప్రజలు నడవాలన్నారు.ఆ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.ఆలయానికి మూల విగ్రహాలు అందించడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఇందులో గ్రామస్తులు దాత శివారెడ్డిని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అడుసుపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.


# బహుదా ప్రాజెక్టు అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



నిమ్మనపల్లి,మేజర్ న్యూస్ : మండలంలోని బహుదా ప్రాజెక్ట్ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా పేర్కొన్నారు.బహుదా ప్రాజెక్టు సమీపంలో రూ.34 లక్షలతో మంజూరైన సిసి రోడ్డుకు ఆది వారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజ రయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ నిమ్మనపల్లె మండలంలో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేస్తున్నా మన్నారు.అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభు త్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. అదేవిధంగా నిమ్మనపల్లి మండలం వెంగంవారి పల్లి వైఎస్ఆర్సిపి సర్పంచ్ శ్రీవాణి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఆమెకి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.వైకాపా అధినేత వై.ఎస్.జగన్,వైఎస్ఆర్సిపిపైన ఆ పార్టీ నాయకులకు నమ్మకం పోయిందన్నారు.టిడిపి విధానాలు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థతపై నమ్మకంతో పార్టీలో చేరుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికారి ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కందుల దుర్గేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చెంగారి శివప్రసాద్



రాజంపేట, మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రాఫీ మంత్రి కందుల దుర్గేష్ కడప జిల్లా పర్యటన సందర్బంగా రాజంపేటలో మర్యాదపూర్వకంగా జనసేన పార్టీ రాయలసీమ జోన్ కమిటీ కన్వీనర్ చెంగారి శివ ప్రసాద్ కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు దక్షిణాది అయోధ్య ఒంటిమిట్ట శ్రీ కొందండరాముని దివ్య క్షేత్రం యొక్క ప్రాముఖ్యతను మరియు ఆలయ అభివృద్ధికి సహకరించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ధవలసిందిగా కోరడం జరిగింది. తాళ్లపాక శ్రీ అన్నమాచార్యులు, ఊటుకూరి భక్తకన్నప్ప, పరుశరాముని హత్యరాల, నందలూరు సౌమ్యనాథ స్వామి దేవాలయాలను హబ్ గా తీర్చిద్దిది భక్తులుకు వసతులు కల్పించవాల్సిందిగా, రాజంపేట నియోజకవర్గం యొక్క ఆవశ్యకతను వివరించినట్లు చెంగారి శివ ప్రసాద్ తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో కొండగారి రమణ తదితరులు పాల్గొన్నారు.

# సుగవాసికి ఘన సత్కారం



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం ఆర్ ఎన్ తాండ పంచాయతీ ఎద్దులవారి కోటలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత రాజంపేట ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యంకు స్థానిక గ్రామస్తులు, టిడిపి కూటమి నాయకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఆదివారం ఆయన గ్రామంలోని దేవరెద్దు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు రాజకీయంగా పార్టీలో ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజల సమస్యల పట్ల చొరవ చూపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతోనే మంచి రోజులు వచ్చాయని కూటమిపాలనలో ప్రతి సమస్య పరిష్కారమై భవిష్యత్తులో ఆంధ్ర రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్గా మారడం ఖాయమన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నాంది రెడ్డప్ప, డీలర్ నంది రెడ్డి, మాజీ ఎంపిటిసి చిన్న రెడ్డప్ప, మాజీ సర్పంచ్ రాము, మణి,మాజీ సర్పంచ్ సిద్దమల్ రెడ్డి, టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సీడ్ మల్లికార్జున తెలుగుదేశం పార్టీకి వెన్నెముక


## దాసరిపల్లి జయచంద్రారెడ్డి




తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె నియోజకవర్గ సమన్వయకర్తగా తెలుగుదేశం పార్టీకి వెన్నుముకగా నిలిచిన సీడ్ మల్లికార్జున నాయుడు భవిష్యత్తులో రాజకీయంగా వటవృక్షంగా ఎదగాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయచంద్ర రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం సీడ్ మల్లికార్జున నాయుడు జన్మదిన వేడుకలు తంబళ్లపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ఇన్చార్జి జై చంద్రారెడ్డిని కార్యకర్తలు ఘనంగా సత్కరించి స్వాగతించారు. అనంతరం క్రాస్ రోడ్ లో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సీడ్ మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి అధిష్టానం ఆశయాలే ఆదేశాలుగా పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ నుండి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు వారి ఆదేశాల మేరకు పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నానని నా ప్రాణం ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ జెండా నా అజెండాగా జీవిస్తానన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం ఇన్చార్జి జై చంద్రారెడ్డి సారథ్యంలో అభివృద్ధి వైపు దూసుకుపోతోందని తంబళ్లపల్లె అభివృద్ధి కోసం జై చంద్ర రెడ్డి తో కలిసి జోడెద్దుల్లా పనిచేస్తామని ధీమాగా చెప్పారు. ఈ సందర్భంగా సీడ్ మల్లికార్జున నాయుడు భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో అత్యున్నత శిఖరాలకు ఎదగాలని నాయకులు, కార్యకర్తలు నినదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాలశివకుమార్, తులసీదర్ నాయుడు,ఉపసర్పంచ్ మణి, ఉత్తమ రెడ్డి, గోపి దిన్నె చంద్ర, జగదీష్,జయపాల్ నాయుడు, చలపతి నాయుడు, చెరువు సంఘం చైర్మన్లు రామలింగారెడ్డి, ఆదిరెడ్డి, కుమార్ నాయుడు, శంకర్ రెడ్డి, నరసింహులు, శివరాం, గ్రామ ప్రధాన కార్యదర్శి శివ, లక్ష్మి నారాయణ నాయుడు,జైపాల్ నాయుడు. త్యాగరాజు, వీరాంజనేయులు, మీసాల భాస్కర్ నాయుడు, వందలాదిగా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువుతొట్టెలో ఫోర్‌లైన్ వేసుకోవచ్చా?

(మొదటి పేజీ తరువాయి)



O/o Tahsildar,
Rajampet Mandal.
Dated:10.07.2023

Ref.No.RTI/46/2023

ENDORSEMENT

Sub :- R.T.I. Act- 2005 - Anamayya District - Rajampet Division - Rajampet Mandal - R/o Sri. K.Vijaya Bhaskar Reddy,B.Sc., L.L.B., (Advocate), Pandikunta Village, of Galiveedu Mandal - Information as requested in the representation - information under R.T.I. Act-2005 u/s 6 (1) - Endorsement - Issued - Regarding.

Ref :-1) Administrative Officer & Public Information Officer,Collecto's Office, Annamayya District, Rayachoty Roc.C4/Computer No.14345/2023, dt:22/06/2023.


2) Administrative Officer & Public Information Officer,Collecto's Office, Annamayya District, Rayachoty Roc.C4/Computer No.14345/2023, dt:04/07/2023.

@@@@

In the reference 1st cited, you have requested to provide the information as represented in the application u/s 6 (1) of R.T.I. Act-2005

In this connection, I herewith furnish the requisite information as below:

| Sl.No. | Required information | Submitted Information |
|---|---|---|
| 1 | How many burial grounds/ cemeteries are there in Boyanapalli village of Rajampeta mandal. Furnish the details of the extent of burial grounds/ cemeteries with their survey numbers and extent of each survey number in Boyanapalli village of Rajampeta mandal, Annamayya dist. | Burial ground Present in the Survey Number of 1080 in an extent Ac.2.14 Cents |
| 2 | What is the extent of Thailapaka pond (Thallapaka Cheruvu) which lies beside the highway and adjacent to Annamacharya Engineering College in Boyanapalli village of Rajampeta mandal, Annamayya dist. Furnish the details of Survey numbers and extent of each survey number in which The Thailapaka pond (Thallapaka cheruvu). is situated. Furnish the extent of Cheruvu Poramboku with its survey numbers and extent of each surey number. | The Pond is Present Sy.No.1079-1 - Ext:Ac.43.61 Cents Sy.No.1079-2 - Ext:Ac.0.28 Cents Total - Ext:Ac.43.89 Cents |



| | | |
|---|---|---|
| 3 | What is the extent of Annamacharya Engineering College in Boyanapalli village of Rajampeta mandal, Annamayya dist. Furnish the details of survey numbers and extent of each survey number in which Annamacharya Engineering College is situated. | Annamayya College is Situated in below Survey Numbers Sy.No.1084/1 - Ext:Ac.1.79 Cents Sy.No. 1084/2- Ext:Ac.1.84 Cents Total - Ext:Ac.3.63 Cents Sy.No. 1085 Ext:Ac.18.85 Cents |

P.I.O. & DEPUTY TAHSILDAR
RAJAMPET MANDAL

i. K.Vijaya Bhaskar Reddy,B.Sc., L.L.B., (Advocate),
andikunta Village,
aliveedu Mandal,
namayya District.

తొట్టేనని, మీరు ఇక్కడ శవాలు పూడ్చుకోవడమే తప్పని అన్నారు. అవాక్కయిన గ్రామస్తులు ఉడికిపోతున్నారు. స్మశానానికి కేటాయించిన స్థలం చూపించమంటే స్మశానమే లేదనడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువులో కట్టిన కాలేజీగానీ, చెరువుతొట్టెలో కాలేజీ కోసం ఇంత వెడల్పునా, అంత పొడవునా వేసుకున్న సిమెంట్ రోడ్డు గానీ వాళ్లకు కనిపించడం లేదా? కళ్లే మైనా దొబ్బాయా? అని తిట్టిపోస్తున్నారు. వీటన్నింటిపై పత్రికల్లో స్పష్టమైన ఆధారాలు చూపుతూ అనేక కథనాలు వచ్చినా చర్యలు తీసుకునే దమ్ములేని అధికారులకు స్మశా న్ని లేదని చెప్పడానికి సిగ్గు కూడా లేకపోవడం దారుణ మనిఅధికోల తీరు మాం`కుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

సూర్య
www.suryaa.com




# ఘనంగా ప్రారంభం అయిన శ్రీ ఈశ్వరిదేవి 235వ ఆరాధన మహోత్సవాలు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మనమరాలు శక్తి స్వరూపిణి జగన్మాత శ్రీ ఈశ్వరిమహాదేవి అమ్మవారి 235వ ఆరాధన గురుపూజా మహోత్సవాలు వైభవంగా ప్రారంభం అయినట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి బి.వి.జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.22వ తేది ఆదివారం నుండి ప్రారంభమై 27వతేది శుక్రవారం నాటికి ముగియనున్నట్లు తెలిపారు. 6రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలలో ప్రతి రోజు ప్రత్యేక పూజలతోపాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కాలజ్ఞాన విరచితులైన జగద్గురు శ్రీమద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల ధర్మపత్ని శ్రీ మాత గోవిందమాంబ మహాదేవి దివ్యానుగ్రహంతో కుమారుడు శ్రీ గోవిందస్వామి ధర్మపత్ని శ్రీమాతా గిరియంబ దంపతుల జ్యేష్ట పుత్రిక పరమేశ్వరి స్వరూపిణి యోగనిస్టా గరిష్టిని జగన్మాతయని ఖ్యాతిగాంచిన శ్రీ ఈశ్వరీ మహాదేవి పవిత్ర సుధినమైన మార్గశిర బహుళ నవమి నాడు సజీవ సమాధి యోగనిష్ఠ వహించిన దివ్య సన్నిధి శ్రీ ఈశ్వరీదేవి మఠం నందు మఠాధిపతి శ్రీ వీరశివ కుమార్ స్వామి ఆశీస్సులతో భక్తజన ద్రవ్య సహాయంతో ప్రతి సంవత్సరం ఆరాధన పూజా మహోత్సవములు అన్నదాన నిత్య నైమిత్తికాది కార్యక్రమములు జరుగును. అలాగే శ్రీకోధినామ సంవత్సర మార్గశిర బహుళ నవమి 24వ తేది మంగళవారం ఈశ్వరిదేవి 235వ ఆరాధన గురు పూజ మహోత్సవములకు భక్తజనులెల్లరు విచ్చేసి ఈ ఉత్సవంలో పాల్గొని తీర్ధ ప్రసాదములు స్వీకరించవలయు అన్నారు.22వతేదీ ఆదివారం మార్గశిర బహుళ సప్తమి ఉదయం ప్రభాత సేవ,కుంకుమార్చన అదేరోజు రాత్రి కలశోత్సవం కలశ స్థాపన తీర్థ ప్రసాదము.23వ తేదీ సోమవారము మార్గశిర బహుళ అష్టమి ఉదయం ప్రభాతసేవ,సహస్ర నామ కుంకుమార్చన,రాత్రి నైవేద్యము,నీరాజనము అనంతరం శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు,తిరుమల తిరుపతి దేవస్థానం కళాకారుల ద్వారా సంగీత విభావరి.రాత్రి హంస వాహన ఉత్సవం 24వ తేదీ మంగళవారం మార్గశిర బహుళ నవమి శ్రీ ఈశ్వరి మహాదేవి సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్ర సుదినము.ఉదయం సుప్రభాతం, కలశ తీర్థము, పంచామృతాభి షేకము, కుంకుమార్చన.ఉదయం సామూహిక కుంకుమార్చనలు,శాంతి హెూమము దీక్ష అలంకరణ ఉత్సవము అనంతరం కోలాటములు నెల్లూరుకు చెందిన గోదాదేవి భజనమండలి ఆధ్వర్యంలో మధ్యాహ్నం ద్వారపూజ,నైవేద్యము సాయంత్రం తులాభారం,రాత్రి సహస్ర దీపాలంకరణ,రాత్రి సింహవాహన గ్రామోత్సవము శ్రీవీంబ్రహ్మేంద్రస్వామి భజన మండలి వారిచే భజనలు.25వతేది మార్గశిర బహుళ దశమి బుధవారం ఉదయం ప్రాతకాల పూజావిధులు,గుడి ఉత్సవము, రాత్రి పుష్ప రథోత్సవము,కోలాటములు 26వతేదీ మార్గశిర బహుళ ఏకాదశి గురువారం పూర్వపు మఠాధిపతి శ్రీ వీరబ్రహ్మయ్య చార్యుల వారి ఆరాధన రాత్రి గ్రామోత్సవం భజన కార్యక్రమం ఉంటుంది. 27వ తేది మార్గశిర బహుళ ద్వాదశి శుక్రవారం మహా ప్రసాద వినియోగంతో శ్రీ ఈశ్వరీదేవి అమ్మవారి గురుపూజ ఆరాధన మహోత్సవాలు ముగియనున్నాయి.

# మాజీమంత్రి దివంగత బిజివేముల వీరారెడ్డి పేరుతో కాలనీ శంకుస్థాపన

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ప్రముఖ కంటి డాక్టర్ రవికుమార్ రెడ్డిచే శంకుస్థాపన




బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సి పాలిటీ పరిధిలోని సిద్ధపటం రోడ్డు నోబుల్ స్కూల్ సమీపంలో మాజీ మంత్రి, దివంగత బిజీ వేముల వీరారెడ్డి పేరుతో కాలనీకి శంకుస్థాపన బద్వేల్ టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, కొనిరెడ్డి రవికుమార్ రెడ్డిల చేతుల మీదుగా ఆది వారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె భర్త ప్రముఖ కంటి వైద్య నిపుణుడు రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ దిగవంత మాజీ మంత్రి వీరారెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గ పేద ప్రజల కోసం ఆయన నిరంతరం కృషి చేశారని నాడు ఆయన పేద ప్రజల కోసం ఎన్నో వందల ఎకరాలు ఇల్లు నిర్మిం చుకునేందుకు పట్టాలను మంజూరు చేయించి వారికి అందజేశారన్నారు. నాది పేద ప్రజలు ఆయన పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలు నేడు పట్టణానికి ఆదర్శమన్నారు. ఆయన గతంలో పట్టాలు పంపిణీ చేసిన ప్రాంగణమునందు బీజ వేముల వీరారెడ్డి కాలనీ పేరుతో శంకుస్థాపన చేయడం చాలా అదృష్టక రమన్నారు. మా నాన్నగారి అడుగుజాడలలోనే పయనిస్తూ ఆయన ఆయన రాజ కీయ వారసుడిగా మనవడు బద్వేల్ సమన్వయకర్త సతీష్ రెడ్డి పార్టీ బలోపేదానికి అదేవిధంగా నియోజక వర్గ పరిధిలోని పేద ప్రజల కోసం నిరంతరం వారికి సేవలందించేందుకు తెలుగు దేశం పార్టీ కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు.బిజివేముల వీరారెడ్డి కాలనీకి శంకుస్థాపన కార్యక్రమానికి కూటమి నేతలు బిజెపి నాయకుడు బుజ్జరోసన్న జోగారపల్లి రామచంద్రారెడ్డి బద్వేల్ మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు వెంగల్ రెడ్డి నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దివంగత బిజివేముల వీరారెడ్డి పాలనలో వారు చేసిన అభివృద్ధి పనులకు గాను గుర్తుగా ఆ కాలనీవాసులు బిజీ వేముల వీరారెడ్డి పేరు పెట్టడం ఎంతో హర్షించరాదగ్గ విషయమని వారు పేర్కొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా ముస్తాబైన చర్చిలు



కలసపాడు మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో క్రిస్మస్ సందడి గత వారం రోజులుగా క్రైస్తవులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆనందోసహాలతో జరుపుకునే క్రీస్తు జయంతి పర్వ దినం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో చర్చిలను రంగురంగులతో చూడ ముచ్చట గొలిపే విధంగా చర్చిలను ప్రార్ధన మందిరాలను అలంక అలంకరణలతో రంగురంగుల లైట్లు పందిర్లు ఆకర్షణీయంగా ఏర్పాటు చేసుకొని 24వ తేదీ అర్ధరాత్రి నుండి ప్రార్థన మందిరాలు క్రైస్తవ దేవాలయాలలో క్రీస్తు జన్మదిన సందర్భంగా క్రీస్తు జన్మదిన మహోత్సవాలను జరుపుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే మండలంలోని ప్రతి గ్రామంలో నివాస గృహాలతోపాటు చర్చిలను ముస్తాబు చేసి క్రీస్తు జన్మదిన మహోత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునేందుకు గ్రామ గ్రామాన సందడి జరుగుతుంది మండల కేంద్రమైన కలసపాడులో పునీత యోహాను వారి దేవాలయం పరిపేతురు పరి పౌలు దేవాలయం పుల్లారెడ్డి పల్లె ,తెల్లపాడు, మహానంది పల్లె, సింగరాయపల్లె ,లింగారెడ్డి పల్లె శంకవరం రామాపురం రెడ్డి పల్లి గ్రామంలో చెన్నారెడ్డి పల్లెలోని చర్చలకు రంగుల బల్బులతో విద్యుత్ కాంతులతో అలంకరించిన దేవాలయంలో బాల యేసు జన్మదిన కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజలు విశ్వాసులు విరివిగా పాల్గొని బాలయేసును పూజించి చర్చిలలో ప్రార్థన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# లారీ డ్రైవర్‌పై విద్యుత్ తీగ పడి మృతి




లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలో ఆదివారం జరిగిన సంఘటనలో ఢిల్లీ లారీ డ్రైవర్ పరుక్ అహమద్ ట్రంబో (45) మృతి లింగాల కాటా సమీపంలో ఓ పెద్ద సెడ్డు వద్ద ఢిల్లీ లారీని డ్రైవర్ క్లీన్ చేసుకుంటుండగా ఇంకో వైపు నుండి ఢిల్లీ లారీ బండి అరటికాయల లోడు ఏసుకొని వస్తుండగా 11 కెవి కరెంటు పోల్ కు తగ్గున ఎల్టి లైన్ ఉన్నందున ఉన్నందున ఆ పోల్ సందు లాంగ్ ఉన్నందున ఎల్ టి లైన్ విద్యుత్ తీగలు లారీ లోడుకు ఆ వైర్లు లారీకి తగిలి ఇంకొక పోల్ వద్ద లారీ క్లీన్ చేసుకుంటున్న డ్రైవర్ మీద విద్యుత్ తీగ పడి డ్రైవర్ మృతి చెందినట్టు తెలిపారు. అలాగే విద్యుత్ వైర్ లారీ మీద పడి టైర్ల కింద మంటలు వచ్చి అంటుకోగా అప్పటికే లైన్ ట్రిప్ అయినట్టు తెలిపారు. అనంతరం ఆ మంటలు ఆర్పేసి ఆ డ్రైవర్ ను పులివెందుల ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు.

# వాహనాల తనిఖీ చేసిన అర్బన్ ఎస్ఐ..!



బద్వేల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోనినాలుగు రోడ్ల కూడలిలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం వాహనాలు అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటారు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు వాహనాలకు సంబంధించిన పత్రాలు కచ్చితంగా ఉండాలని సరిగా పత్రాలులేని వాహనాలనుగుర్తించి వాటిని పోలీస్ స్టేషన్ తరలిస్తామన్నారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో లైసెన్స్ లేకుండావిద్యార్థులు త్రిబుల్ రైడింగ్ స్పీడుగా వాహనాలు నడిపి ప్రజలను వాహనదారులను భయాందోళన గురి చేస్తున్నారని అటువంటి వారిని గుర్తించి వాహనాలను అదుపులోకి తీసుకొని వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. తనిఖీల భాగంగా మొబైల్ మాట్లాడుతూ వాహనాల నడుపుతున్న వాహన దారులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వాహనాలు తోలేటప్పుడు మొబైల్ మాట్లాడకూడదని, హెల్మెట్ ధరించాలని వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలని రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపకూడదని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనదారులు సహకరించాలని వాహనాల తనిఖీలో వాహనదారులకు పలు రకాల సలహాలు సూచనలు ఇచ్చిన అర్బన్ ఎస్సై సత్యనారాయణ అనంతరంవాహనదారులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నరసింహ హెూంగార్డు ప్రకాష్, గురవయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు

# రక్షణ కమిటీ సభ్యుల ప్రమాణ స్వికారోత్సవం



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : స్థానిక యర్రగుంట్ల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో హిందూ దేవాలయాల పరి రక్షించడానికి, హిందువుల ఐక్య వేదికను తయారు చేయుటకు జిల్లాలోని ప్రతి మండలం నుంచి సభ్యుల ఎంచుకొని కమిటీని ఏర్పాటు చేసిన జంటింగ్ రామాంజనేయులు ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి దేవాలయం లో విగ్రహాలు ఏర్పాటు చేయడం,కుల మతాలకు అతీతంగా ప్రతివక్క హిందువును ఏక దాటిపైన నడిపించి మన హైందవ ధర్మాన్ని కాపాడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.వైస్ చైర్మన్ డాక్టర్ మారుతీ శంకర్ రెడ్డి మాట్లాడుతూ పూర్వం మన తాత ల కాలం లో దేవాలయాలకు ఎక్కువ భూములు ఆస్తులు కేటాయించడం పట్ల ఏమైనా కరువు సమస్యలు గ్రామాలలో వచ్చినప్పుడు ఒకరి ఇంటికి పోయి తినడం అంటే ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి అన్ని కులాల వారు గుడిదగ్గర కలవటానికి తినటానికి సౌకర్యంగా ఉంటుందన్నారు.ప్రతి ఒక్క హిందువులు చేయి చేయి కలిపి ఈ కమిటీ ద్వారా అందరం ముందు కు తీసుకుపోవాలని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రమానం చేయిస్తున్నట్లు వెన్నపూస సుబ్బి రెడ్డి వైస్ చేర్మెన్ పేర్కొన్నారు. ఏడు మంది కమిటీ సభ్యుల చేత చైర్మన్ రామాంజనేయులు ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు ప్రజలు పాల్గొన్నారు.

# నృత్య ప్రదర్శనలో శ్రీ చైతన్య ప్రతిభ




వేంపల్లె, మేజర్‌న్యూస్: నృత్య ప్రదర్శనలో వేంపల్లి శ్రీ చైతన్య విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. కడపలో శివ సాయి గ్రూప్స్ మరియు వేదాస్ ఇన్స్టిట్యూషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన వేదాస్ ఉత్సవం 2024-25 జిల్లాస్థాయి సాంస్కృతిక పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రదర్శన చేసి విజయాలను సొంతం చేసుకున్నారని చెప్పారు. గ్రూప్ డాన్స్ విభాగంలో మిధున శ్రీ,, హేమేంద్రి, సిద్ధ లక్ష్మి, హిమబిందు, సాయి నిఖిత, షణ్ముఖ ప్రియా, లాస్య, గణేష్, పవన్, బద్రీనాథ్, సైఫుల్లా, బాలయోగిలో మొదటి బహుమతిని సాధించారన్నారు. అదేవిధంగా డ్రాయింగ్ పోటీల్లో జూనియర్ విభాగంలో గంగ నందిత, రెండవ బహుమతి సాధించి కళాత్మక నైపుణ్యాన్ని ప్రదర్శించారు. తమ పాఠశాల విద్యార్థులు సృజనాత్మకత కృషి పట్టుదలతో పాటు విజయాలు సాధించడం పట్ల కరస్పాండెంట్‌తో పాటు మేనేజింగ్ డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డిలు హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.

# ఇష్టంతో సాధన చేస్తే చరిత్ర సృష్టించగలం

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



వేంపల్లె, మేజర్ న్యూస్: గణిత శాస్త్రాన్ని ఇష్టం తో సాధన చేస్తే చరిత్ర సృష్టించగలరని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిబుల్ ఐటీ డైరె క్టర్ ఏవీఎస్ కుమార్ స్వామి గుప్తా పేర్కొన్నారు. ఆదివారం గణిత దినోత్సవం సందర్భం గా ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వ హించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్ర రం గంలో తనకంటూ విశిష్టమైన స్థానాన్ని సాధించుకున్న మేధావి శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు. కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి "బ్యాచ్ లర్ సైన్స్ బై రీసెర్చి" అవార్డును అందుకున్న గొప్ప వ్యక్తి అన్నారు. ప్రతి వ్యక్తి నిజ జీవితంలో మ్యా థ్స్‌తో సంబంధం ఉంటుందని మ్యాథ్స్ పట్ల భయాన్ని వీడి ఇష్టంతో సాధన చేయాలని తెలిపారు. అనంతరం గణిత శాస్త్రానికి రామాను జన్ చేసిన సేవ లను వివరించారు. ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొంది విద్యార్థులు అభి వృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరి పాలన అధికారి రవికుమార్, డీన్ అకాడమిక్ రమేష్, గణిత విభాగాధిపతి డాక్టర్ రుద్ర రవికు మార్, అధ్యాపకులు మునిరత్నం, గంగిరెడ్డి, రాము, భాను మూర్తి, సంధ్య, భార్గవి, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా పేద వితంతువులకు చీరలు పంపిణీ

## పాస్టర్ యు.సలోమోన్ బాబు

కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం సి ఎస్ ఐ టౌన్ చర్చి నందు క్రిస్మస్ పండగ సందర్భంగా సంఘస్తుల సహకారంతో పేద వితంతు వులకు చీరలు పంపిణీ చేసిన పాస్టర్ సొలోమోన్ బాబు ఆయన మాట్లాడుతూ సంఘస్తులందరూ సోదర భావంతో అందరి పట్ల ప్రేమ, దయ ,కరుణ చూపి క్రీస్తు మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ చైర్మన్ సంఘస్తులు భక్తులు పాల్గొన్నారు.



# చిలమకూరు యానాది కాలనీ సర్వే చేసి హద్దులు చూపించాలి

యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలమకూరు గ్రామం యానాదుల కాలనీ ఇండ్ల స్థలాన్ని సర్వే చేసి హద్దులు చూపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ డిమాండ్ చేశారు శనివారం చిలమకూరు రెవెన్యూ సదస్సులో యానాది కాలనీ వాసులు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం డిప్యూటీ తాసిల్దారు కు సమర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ మాట్లాడుతూ యానాదులు కాలనీ ఏర్పడి 40 సంవత్సరాలు అయినది కాలనీ ప్రక్కన చుక్కల భూములను తప్పుడు పద్ధతిలో అక్రమంగా అగ్రవర్ణాలు రిజిస్ట్రేషన్ చేయించుకుని యానాది కాలనీ కూడా మా స్థలం అని బెదిరిస్తున్నారు సర్వే నెంబర్ 700-2%ఎ%2 చప్పిడి ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులే కొల్లి డై కమలాపురం కోర్టులో కేసు వేశారు యానాది కాలనీ వాసులకు ఎటువంటి సంబంధం లేకపోయినా నలభై సంవత్సరాల క్రితమే ప్రభుత్వం రెవిన్యూ అధికారులు పట్టాలు పంపిణీ చేశారు పక్కా గృహాలు నిర్మించుకున్నారు ఆ ఇండ్లకు లెట్రిన్లు బాత్రూములు కట్టకుండా నిలిపివేశారు అదేవిధంగా 20 మంది బేస్ మట్టాలు ఇల్లు కట్టుకోకుండా దౌర్జన్యంగా నిలిపేశారు చప్పిడి ప్రతాపరెడ్డి వారి కుటుంబ సభ్యులు సర్వేనెంబర్ 700-1 700-2 701 702 709 820 821 తదితర సర్వే నెంబర్లలో చుక్కల భూములు నమోదు చేయించుకున్నారు ఆ భూములు రెవెన్యూ చట్ట ప్రకారం చుక్కల భూములు 12 సంవత్సరాలు సాగులో ఉండాలి నిబంధనలు ఉన్నాయి వాటి ఉల్లంఘించి సాగులో లేకుండా పంటలు వేయకుండానే గత తాసిల్దార్లు డాట్ ల్యాండ్ 22%ఋ% కింద రిజిస్ట్రేషన్ అనుమతించడం సరైనది కాదన్నారు వెంటనే ఆ రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో యానాది కాలనీవాసులు సుబ్బరాయుడు తిరుమలయ్య వెంకటేష్ సరస్వతి గుర్రమ్మ తదితరులు పాల్గొన్నారు

# నేటి యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి..!

బద్వేల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ కళాశాల ,బద్వేల్ లో సోమవారం జాబ్ మేళా ను నేటి యువత సద్వినియోగం చేసుకోవాలని కాలేజీ కరస్పాండెంట్ రాజపూడి సాయి కృష్ణ తెలిపారు. తిరుపతి పట్టణానికి చెందిన మైథిలీ లైఫ్ సైన్సెస్( కెమికల్ కంపెనీ)వారి ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాలేజీ యాజమాన్యం తెలియజేసింది. డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన విద్యార్థులు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చుని, కెమిస్ట్రీలో డిగ్రీ ఉత్తీర్ణత ఉన్న విద్యార్థులకు ప్రాముఖ్యత ఇవ్వబడునని, 25 ఉద్యోగాలకు ఈ నియామకాలు అవకాశాలు ఉన్నట్లు వారు తెలిపారు. కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలోఉద్యోగం పొందిన వారికి సంవత్సరానికి 1.8 లక్షల ప్యాకేజ్ తో పాటు, ప్రతిరోజు మధ్యాహ్నం భోజన సదుపాయం ఉంటుందని మైథిలి లైఫ్ సైన్సెస్( కెమికల్ కంపెనీ) నిర్వాహకులు తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూకు పాల్గొనే నాగభూషణం డిగ్రీ కళాశాల లో ఇంట




ర్వ్యూకు పాల్గొనే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాల ని కాలేజీ యాజమాన్యం తెలియ జేసారు.

# కుందిచర్లపల్లి గ్రామంలో భాగవత సప్తాహం

లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలో కోమన్నోతల గ్రామపంచాయతీలోని మారుమూల గ్రామం లో ఉన్న కుందిలి చర్లపల్లి లో కొలువై ఉన్న శ్రీరామ ఆలయంలో శనివారం 5వ రోజు చేరుకున్న భాగవత సప్తాహం వెలిగండ్ల హరిహర భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో సోమవారం 23వ తారీకు ముగియనున్నదని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారాయణ రెడ్డి దత్త రాజ మునేంద్ర స్వామి, వీరాంజనేయరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ బాలకృష్ణారెడ్డి, చెర్లోపల్లి అమర్నాథ్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యల్లంపల్లి ప్రశాంత్ పుట్టినరోజు వేడుకలు



మదనపల్లె, మేజర్ న్యూస్ : బిజెపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్య దర్శి యల్లంపల్లి ప్రశాంత్ జన్మదిన వేడుకలు ఆదివారం ఆ పార్టీ మదన పల్లె పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాల యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి యల్లంపల్లి ప్రశాంత్ అలుపెరగని కృషి చేస్తున్నా రన్నారు. రాజంపేట పార్లమెంటు పరిధిలో బిజెపి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ తనదైన పాత్ర పోషిస్తున్నారన్నారు. పార్టీ ఏ బాధ్యతలు అప్పగించిన సమర్థవంతంగా నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని, ఆపద సమయంలో నాయకులు, కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టరుగా బాధ్యతలు చేపట్టిన ఆకుల కృష్ణమూర్తిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. సేతు, డాక్టర్ అజ్మతుల్లా ఖాన్, బిజెపి సీనియర్ నాయకులు కృష్ణయ్య వర్మ, పూల నాగరాజు, కోసూరి భవాని, ఉపాధ్యక్షులు కొండయ్య రెడ్డి, రెడ్డి ప్రసాద్, దివాకర్, యువ మోర్చా నాయకులు శ్రీకాంత్, గోకుల్ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలో ప్రధాన రహదారిలో ఉన్న రాజ్ కన్వెన్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాఘవ రాజుపురం హరిజన వాడకు చెందిన పయనం మనో (26) అనే యువకుడు లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు రాఘవ రాజపురం హరిజనవాడకు చెందిన మృతుడు ఆదివారం అయినందున చికెన్ కోసం తీసుకొని తిరిగి వెళ్ళే సందర్భంలో ఈ దుర్ఘటన జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై నవీన్ సంఘ టన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కోడూరు ప్రభుత్వాసుపత్రిలో శవ పరీక్ష గదికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చిట్వేలిలో వేధిస్తున్న స్టాంపులు కొరత




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి కోడూరు పెనగలూరు మండలాలకు కేంద్రంగా సబ్ రిజిస్టర్ కార్యాలయము చిట్వేలిలో ఉంది. సుదూర ప్రాంతాల నుంచి తమ పనులు నిమిత్తం కార్యాల యానికి రావడం అక్కడ స్టాంపులు కొరతగా ఉండడంతో ప్రజలు తీవ్రస్థాయిలో ఇబ్బం దులు పడ్డారు స్టాంప్ వెండర్ దగ్గర ఉన్నప్పటికీ వారి దగ్గరికి వెళితే స్టాంపు పై ఉన్న రేటు కంటే అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ప్రజలు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు కార్యాలయ వేళలో అందుబాటులో లేకపోవడం రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు ఈ స్టాంపులు కానీ నాన్ జ్యుడీషియల్ స్టాంపులు గాని దొరకక ఇబ్బందులు పడుతున్నారు బయట ప్రాంతాలలో నాన్ జ్యుడీషియల్ స్టాంపులు అందుబాటులో ఉన్నాయి కేవలం చిట్వేలు లో మాత్రమే ఆ స్టాంపులు అందుబాటులోకి రాకపోవడానికి కారణాలు ఏంటో తెలియాల్సి ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు ఈ స్టాంపులు కూడా తక్షణమే అందుబాటులోకి రావాలని ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా తక్షణమే స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నత అధికారులు స్పందించి చిట్వేలిలో స్టాంపులు కొరత లేకుండా ఉండేటట్లు చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు

# బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్నికోర్సులు ప్రారంభించాలి

## బిఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ డిమాండ్




మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని చారిత్రాత్మక బి.టి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని కోర్సులు ప్రారంభించాలని బిఎస్పీ ఏపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఎంతో వైభవంగా గొప్ప వ్యక్తులకు విద్యను అందించిన బిటి కళాశాల, మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి లాంటి వ్యక్తులు చదివిన బిటి కళాశాల, రవీంద్రనాథ్ ఠాగూర్ సందర్శించి జాతీయ గీతాన్ని తర్జుమాకు వేదిక అయిన బిటి కళాశాల, 1917వ సంవత్సరంలో స్థాపించి నేటికి 107 సంవత్సరాల పూర్తి చేసుకున్న బిటి కళాశాల, మదనపల్లిలో అనేక మంది ప్రముఖులు చదివి నేడు పట్టణంలో విదేశాలలో డాక్టర్లుగా ఇంజనీర్లుగా రాజకీయ నాయకులుగా ఉన్నతమైనటువంటి స్థానాల్లో ఉన్న వారికి విద్యను అందించిన బిటి కళాశాల నేడు శిథిలావస్థకు చేరుకొని కోర్సులు లేక బిటి కళాశాలలో అడ్మిషన్లు జరగక కళాశాల మూతపడే పరిస్థితికి వచ్చిందని ఇది చాలా బాధాకరమని తెలియజేశారు. ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువ గళం పాదయాత్రలో మదనపల్లికి విచ్చేసిన సందర్భంగా ప్రధానంగా నాలుగు హామీలను మదనపల్లికి ఇవ్వడం జరిగింది. మదనపల్లెని జిల్లా చేస్తామని, బిటి కళాశాలను యూనివర్సిటీ చేస్తామని, మదనపల్లిలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని, హంద్రీనీవా కాలువను పూర్తి చేసి రైతులకు మదనపల్లి పట్టణ ప్రజలకు నీటి కొరతను తీరుస్తామని చెప్పడం జరిగిం దన్నారు. వందల కోట్ల ఆస్తులు ఉన్న బిటి కళాశాలను కూడా అడ్మిషన్లు లేవని, నడపలేమని చెప్పి ప్రైవేట్ పరం చేసి వారి సామాజిక వర్గానికి కట్టబెట్టే కుట్ర జరుగుతుందా అనే అనుమానం మదనపల్లి ప్రజల్లో ఉందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం బిటి కళాశాలను ప్రభుత్వ జీవో ప్రకారం యూనివర్సిటీ స్థాయిని కల్పిస్తూ కొత్త కోర్సులు ఏర్పాటు చేయాలని అడ్మిషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. బీసెంట్ యూనివర్సిటీ పనులను వెంటనే ప్రారంభించాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బిఎస్పి నాయకులు సహదేవ, రమణ, శ్రీనాథ్, గంగాధర్, లక్ష్మీపతి, సంధ్య, శివ, ప్రశాంత్, మహేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ముక్క రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలకు పాదయాత్ర



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ ఓబులవారిపల్లి మండలం ముక్కా రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నమయ్య బాటలో తిరుమలకు పాదయాత్రగా బయలుదేరిన గోవింద మాలధారులు గోవిందమాల ధరించిన వందలాది భక్తులు ఈరోజు ముక్కా రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో కొర్లకుంట నుంచి పాదయాత్రగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి అన్నమయ్య బాటలో భజనలతో గోవింద నామస్మరణతో బయలుదేరారు. గోవింద మాలదారులు అందరూ రేపటి రోజున స్వామి వారిని దర్శించుకోనున్నారు. పాదయాత్రకు సంఘీభావం తెలిపిన బిజెపి నాయకులు భక్త బృందం కార్యక్రమంలో సాయి లోకేష్ కుమార్, చంగల్ రాజు, వీటి చంగల్ రెడ్డి, పులపత్తూరి రామసుబ్బారెడ్డి, కృష్ణ యాదవ్, సురేష్‌రాజు, కోటేశ్వరరావు, సురేంద్రరెడ్డి, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## తెదేపాలో నిత్యకృషీవలుడు మల్లికార్జున నాయుడు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీలో సీడ్ మల్లికార్జున నాయుడు నిత్యకృషీవలుడని వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్, చీకలబైలు సర్పంచ్ మండెం ప్రభాకర్ కితాబు నిచ్చారు. ఆదివారం మల్లికార్జున నాయుడు పుట్టిన రోజు వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా మండెం ప్రభాకర్ సీడ్ మల్లికార్జున నాయుడుకి ఆత్మీయ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పదవులు ముఖ్యం కాదని పార్టీ గెలుపే లక్ష్యమని పనిచేసిన నాయకులలో ఆయన ఒకరని గుర్తు చేశారు. 2024లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి తన అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చూడడంలో సఫలీకృతులయ్యారన్నారు. అందరినీ చిరునవ్వుతో పలకరించే మనస్తత్వం, కార్యకర్తలకి చేతనైన సాయం చేయడం ఆయన నైజం అన్నారు. పార్టీ ఏ బాధ్యత లు అప్పగించిన నిస్వార్థంగా పనిచేస్తూ పార్టీలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఇటువంటి నాయకుల పనితీరు వల్లనే కూటమి అఖండ విజయం సాధించిందనడంలో అతిశయోక్తి లేదన్నారు.

## మల్లికార్జున నాయుడు జన్మదిన వేడుకలు



మదనపల్లె, మేజర్ న్యూస్ : టిడిపినాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆ పార్టీ తంబళ్లపల్లె నియోజకవర్గం సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు టిడిపి యువ నాయకులు మోడెం శివకుమార్ హాజరై మల్లికార్జున నాయుడుని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికై అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడిగా మల్లికార్జున నాయుడుకి గుర్తింపు ఉందన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలబడడమే కాకుండా వైకాపా అరాచకాలపై ఆయన పోరాటం చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువమంత్రి నారా లోకేష్ అడుగుజాడల్లో నడుస్తూ తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. పార్టీకి మరింత సేవచేసే శక్తిని భగవంతుడు ఆయనకి ప్రసాదించాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుంటున్నామన్నారు. కలర్‌ఫ్యాక్టరీ సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రఖ్యాత గణిత మేధావి రామానుజన్



నందలూరు మేజర్ న్యూస్: నందలూరు: ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన గణిత మేధావులలో ఒకరు శ్రీనివాస రామానుజన్ అని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరి తెలిపారు. ఆదివారం శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిష్కారం కానీ ఎన్నో గణిత సమస్యలకు పరిష్కారం చూపిన గొప్ప మేధావి శ్రీనివాస రామానుజన్ అని పేర్కొన్నారు. పాఠ్యాంశాలలో అన్నిటికంటే గణితం రారాజు అని గణితంలో పట్టు ఉంటే మిగిలిన ఏ పాఠ్యాంశంలోనైనా రాణించ వచ్చునని గణితం గురించి విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన గణిత నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు అపర్ణ, గీత, రాధిక, ధనుంజయమ్మ, ఏటీపీ రాజ్యలక్ష్మి, నర్స్ కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ప్రకటన

అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం వంగిమళ్ళ గ్రామం ఉప్పరపల్లిలో వెలసిన శ్రీ రామాలయంను దేవాదాయచట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7రోజుల లోపు రాయచోటిలోని అన్నమయ్య జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియ జేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# విజయవాడలో సీనియర్ సిటీజన్స్ రజతోత్సవ వేడుకలు

## - మునిగోపాలకృష్ణ దంపతులకు ఘన సన్మానం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : విజయవాడ సిద్ధార్థ కళాశాల నందు కృష్ణ ఉమ్మడి జిల్లాల సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 25 వసంతాల రజతోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం అధ్యక్షులు బాబు రావు, ప్రధాన కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు,రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి, ఏ.పి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, గౌరవ అధ్యక్షులు పరమేశ్వరెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి.ఇందులో భాగంగా సీనియర్ సిటీజన్స్ సేవలను గుర్తించి సత్కార కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిగోపాలకృష్ణ,ఏ.పి.ప్రివిలేజ్ కమిటి జీవిత సుభ్యురాలు ధనలక్ష్మిలను మోతుకూరి వెంకటేశ్వర రావు, బాబురావు, ఎపి రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి సంయుక్త ఆధ్వర్యంలో శాలువ,పూలమాల,(జ్ఞాపిక)లను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముని గోపాల కృష్ణ సీనియర్ సిటిజన్లకు అందిస్తున్న సేవలను కొని యాదరు. వృద్ధాప్యంలో వయోవృద్ధులు పిల్లలకు దూరంగా వుంటూ ఆర్థిక ఇబ్బందులతో, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న సమయం లో రివర్స్ మార్ట్ గేజ్ స్కీం ద్వారా వారి జీవితకాలం వారు సంపా దించిన ఆస్తిని బ్యాంకులో తనాక పెట్టి అవసరాలను ఏ విధంగా అధిగ మించవచ్చో కనువిప్పు లఘుచిత్రం ద్వారా ప్రపంచానికి కనువింపు కలిగించిన ఘనత వారికి దక్కిందని కొనియాడారు.రాష్ట్ర స్థాయిలో కనువిప్పు షార్ట్ ఫిల్మ్ ను తీసి సీనియర్స్ సిటిజన్స్ కు అండగా నిలిచిన ఘనత వారికే దక్కిందన్నారు.ఇందులో ముఖ్యంగా అనమయ్య జిల్లా మదనపల్లిలోని డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు, డైరెక్టర్ రాజు, రచయిత టియస్ఏ కృష్ణ మూర్తి,తల్లిపాత్ర పోషించిన ధనలక్ష్మిలను ప్రసంశించారు. అనంతరం ధనలక్ష్మి పాడిన జాతీయగీతంతో సమా వేశం ముగిసింది.

# నేటి దినపత్రిక సూర్య ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

## రేడియంట్ హాస్పిటల్ పలమరాలజిస్ట్ రెడ్డి వరప్రసాద్



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు ఎన్టీఆర్ బస్టాండులో కోడూరు మెడికల్ షాప్‌లో రేడియంట్ హాస్పిటల్ మల్టీస్పెషాలిటీ డాక్టర్ రెడ్డి వరప్రసాద్ బాబు ప్రముఖ వైద్య నిపుణులు ఈరోజు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది. అంతేకాకుండా ఈ అవకాశాన్ని రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని అంతేకాకుండా వారు మాట్లాడుతూ ప్రతినెల 2,4 ఆదివారాలు అందుబాటులో ఉంటామని వైద్యంకోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరంలేదని మీకుఎలాంటి ఆరోగ్యసమస్యలు ఉన్న మేము పూర్తిగా నయంచేసే బాధ్యతమాది వారు తెలపడం జరిగినది.

# రతనాలసీమలో పర్యాటకం అభివృద్ధి చేస్తాం

## మంత్రి కందుల దుర్గేష్



మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కాపు, బలిజ చా ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా నని తెలిపారు.. రాయలసీమలో దళితులు, వెనుకబడిన వర్గాలు, కాపులు, బలిజలు ఇలా అందరికీ సముచిత స్థానం కల్పించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.. ఈ సందర్భంగా దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు ఔన్నత్యాన్ని విశ్వ వినువీధుల్లో విని పించిన సాహితీ సమరాంగ సార్వభౌముడు శ్రీ కృష్ణదేవరాయల గురించి మంత్రి ప్రస్తా వించారు. సంగీత సామ్రాజ్యంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందిన ద్వారపు వెంకట స్వామి నాయుడు, దేశంలో క్రికెట్ రంగంలో మొట్టమొదటి క్రికెటర్‌గా పేరొందిన సీకే నాయు డు, తన కళ్ళల్లోనే అద్భుతంగా నవరసాలని పలికించగలిగిన అభినయశ్రీ మహానటి సావిత్రి, విశ్వనట చక్రవర్తిగా కీర్తి పొందిన నటులు ఎస్వీ రంగారావు, భారతదేశ వ్యాప్తంగా పేరొందిన కటారి రాందాస్, వ్యాపార రంగంలో పేరుగాంచిన భాస్కర లక్ష్మీనారాయణ శెట్టి, కాపు కులానికి చిహ్నంగా ఉద్భవించిన వంగవీటి మోహన రంగా, సినిమా రంగంలో ఉద్దండుడు గా కీర్తి గాంచిన మెగాస్టార్ చిరంజీవి తదితరుల ప్రస్థానాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. కాపు, బలిజ సామజిక వర్గాలకు చెందిన వీరందరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, పేదల కంట కన్నీరు రాకుండా చూసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలి పారు. ఊరువాడ తిరుగుతూ నూటికి నూరు శాతం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య, కాపు కార్పొరేషన్ చైర్మన్, మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు, సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారా యణ తనయుడు నాగరాజు, బలిజ సంఘం నేతలు హరిప్రసాద్, శ్రీనివాసులు, రాయలసీమ నేతలు ఏ. శ్రీనివాసులు, నాగేంద్ర, దుర్గా మల్లికార్జున్, జనసేన జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, కృష్ణ, కాపు జేఏసీ కన్వీనర్ దాసరి రాము, చిత్తూరు జిల్లా మహిళా నేత కీర్తన, అన్ని జిల్లాల నుంచి తరలివచ్చిన కాపు, బలిజ సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి మల్లికార్జున నాయుడు సేవలు అమోఘం

## - టిడిపి నాయకులు కలర్ ఫ్యాక్టరీ సుధాకర్ రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి సీడ్ మల్లికార్జున నాయుడు అందిస్తున్న సేవలు అమోఘమని టిడిపి నాయకులు కలర్ ఫ్యాక్టరీ సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం జరిగిన సీడ్ మల్లికార్జున నాయుడు పుట్టినరోజు వేడుకలకు సుధాకర్ రెడ్డి హాజరై మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం సూచించిన కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తూ తనదైన ముద్రవేశారన్నారు.పార్టీకి నిర్విరామమైన సేవలు అందిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ అభిమానాన్ని చురగొన్నారని కితాబునిచ్చారు. పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా కల్పిస్తున్న మనసున్న నాయకుడన్నారు.తంబళ్లపల్లి ఇంచార్జ్ దాసిరిపల్లి జయచంద్రా రెడ్డితో కలిసి నియోజకవర్గంలో పార్టీని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు.ఆ భగవంతుడు ఆశీస్సులతో ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# బద్వేల్ పట్టణంలో కాపు భవనం ఏర్పాటుకు సహకరించండి

బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కడప పట్టణంలోని మేడా కళ్యాణమండపం లో జరుగు బలిజ కాపు తెలగా ప్రజా ప్రతిని ధులకు ఆత్మీయ సమావేశం లో పాల్గొనేం దుకు బద్వేల్ బలిజ సేవా సంఘం అధ్యక్షుడు సింగం శెట్టి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన ఆత్మీయ సమావేశం విజయవంతం చేయడానికి తన వంతు బాధ్యతగాబద్వేల్ బలిజ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో బద్వేల్ నియోజక వర్గం లోని బలిజలు నాయకులు అభిమానులు భారీ వాహనాలతో ర్యాలీగా కడపకు ఐకమత్యం తో బయ లుదేరారు. ప్రజా ప్రతినిధులఆత్మీయ సమా వేశంలో పాల్గొనీ బద్వేల్ బలిజసేవా సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య మాట్లా డుతూ బద్వేల్ నియోజకవర్గ పరిధిలో కాపు వర్గానికి చెందిన ప్రజలు చాలా నిరుపేదలని వారి అభ్యున్నతికి రాష్ట్ర మరియు జిల్లా నాయ కులు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా బద్వేల్ పట్టణంలో కాపు భవనాన్ని నిర్మించుకోవడానికి కూటమి వారి సహాయ సహకారముతో నాయకులు చర్చించి కాపు భవనాన్ని నిర్మించుకోవడానికి సహకరించాలని కోరారు. అదేవిధంగా బద్వేల్ నియోజ కవర్గంలోని కాపునిరుద్యోగులు అధికంగా ఉన్నారని వారికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా నాయకులు కృషి చేయా లన్నారు. కాపు ఆత్మీయ ప్రజాప్రతి నిధుల ఆత్మీయ సమావేశ కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి కొంకుల వెంకటరమణ, ఉపాధ్యక్షులు పెరుగు వెంకటయ్య, కార్యనిర్వక అధ్యక్షులు హనుమంత బాల నరసింహు లు, పెద్ద తుము వైస్ చైర్మన్ డివి వెంకటే శ్వర్లు, పెద్ది సుధాకర్, బద్వేల్ పట్టణ అభివృ ద్ధి అధ్య క్షులు నానబాల వెంకటేశ్వర్లు, ఏసియన్ కేబుల్ ఎండి రాగి మాను ప్రతాప్ కుమార్ న్యాయవాది వెంకటసుబ్బయ్య బలిజ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం బద్వేల్ కాపు సంఘం నాయ కులను కాపు ఆత్మీయ సమావేశానికి వచ్చి న ప్రజాప్రతి నిధులు వారిని ఘనంగా సన్మా నించారు.

## బలిజ సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య

